విద్యతోనే మంచి సమాజం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఫిబ్రవరి 5 : విద్యతోనే మంచి సమాజం ఏర్పడుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఎమ్మెల్యే వీరేశం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు కొనలేని ఆస్తి అని, చదువు జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పెంపొందిస్తుందన్నారు. అలాగే నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌కు నెలకు రూ.10 వేలతో సొంత ఖర్చుతో కొత్త పీఈటీని నియమిస్తున్నట్లు తెలిపారు. సోమవారం అనంతరం పట్టణంలోని పద్మానగర్ కాలనీలో నీటి కొరత సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా పద్మానగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే...24 గంటల్లోనే నూతన బోరు వేసి కాలనీలో మంచినీటి కొరతను నివారించాలని కమిషనర్ బాలాజీని ఆదేశించారు. కార్యక్రమాల్లో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చల్లా పాండురంగారావు, హెచ్ఎం రాములు, కౌన్సిలర్లు గడ్డం స్వామి, గాజుల సుకన్య, కొండ శ్రీను, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఫలితం : డీఈఓ భిక్షపతి

విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న డీఈఓ భిక్షపతి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 5: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు 90 శాతం మందిపైగా ఉంటారని కష్టపడి చదివితే ఫలితం దక్కుతుందని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బి.పవన్ సాంఘిక శాస్త్రం ప్రతిభా పాటవ పరీక్షలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారు. దాంతో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సోమవారం ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి విద్యార్థికి విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం చెరుపల్లి శ్రీనివాసులు, లింగారెడ్డి, ఆశోక్‌రెడ్డి, వెంకటయ్య, సుధాకర్, శ్రీనయ్య, సంపత్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, కోర్రలోక్యానాయక్, దేవకుమార్, జగదీశ్, సూర్య, కలమ్మ, సౌజన్య పాల్గొన్నారు.

వట్టికోట ఆళ్వార్‌స్వామికి నివాళి

నల్లగొండలో ఆళ్వార్‌స్వామి విగ్రహానికి నివాళులర్పిస్తున్న రచయితలు, కవులు

రామగిరి, ఫిబ్రవరి 5: గ్రంథాలయోద్యమ కర్త వట్టికోట ఆళ్వార్‌స్వామి వర్ధంతిని సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో సోమవారం నిర్వహించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు వేరెడ్డి యాదగిరిరెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ నిర్మాణంలో వట్టికోట చేసిన సేవలను వివరించి కొనియాడారు. కార్యక్రమంలో కవులు, రచయితలు పున్న అంజయ్య, గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని మాదారం కలాన్ గ్రామంలో సోమవారం అళ్వార్ స్వామి వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా అళ్వార్ స్వామి అసోసియేషన్ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్, చింతల శంకర్, మహమ్మాద్ మైబు ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 5 : మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సంఘం అధ్యక్షుడు సుంకు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం ఉన్నప్పటికీ వాడకాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నా ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్, చెత్తను రోడ్లపై వేస్తూ, కాల్వలో వేయడం వల్ల వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ, దోమల బెడదతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు చేగొండి మురళీయాదవ్, చిమట ఎర్రయ్యయాదవ్, జవ్వాజి సత్యనారాయణ, భిక్షాలు, గంగరాజు, కిరణ్, వెంకట్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను తీర్చాలి : ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న ఎంఈఓ తరి రాములు

గుర్రంపోడ్,ఫిబ్రవరి 5 : మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కొన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు వేశారుకాని తీగలు గుంజ లేదని అన్నారు. ఏఈ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పోచంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని సభ దృష్టికి ఎంపీపీ తీసుకురాగా ఎంఈఓ రాములు పాఠశాల కొత్త భవనం కోసం ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఆర్అండ్‌బీ ఏఈ అనిత మాట్లాడుతూ నల్లగొండ- దేవరకొండ ప్రధాన రహదారిలో ప్యాచ్ వర్క్ ప్రారంభించామని, కొత్త రహదారులకు టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

తాజా మాజీ సర్పంచులకు సన్మానం

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన తాజా మాజీ సర్పంచుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి, మెమొంటోలు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు , ఎంపీడీఓ సుధాకర్ అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిలర్లు
- 50 మందికి 46 మంది హాజరు
- ముగ్గురు కౌన్సిలర్లు, ఒక ఎక్స్‌అఫీషియో సభ్యుడు గైర్హాజరు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి హాజరు

బుర్రి శ్రీనివాస్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్నికల అధికారి చెన్నయ్య

నీలగిరి, ఫిబ్రవరి 5 : నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా 32వ వార్డు కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న మందడి సైదిరెడ్డిపై అవిశ్వాసం పెట్టి నెగ్గించడంతో చైర్మన్ స్థానానికి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 48 మంది కౌన్సిలర్లు, ఇద్దరు ఎక్స్‌అఫిషియో సభ్యులు కలిపి 50 మంది సభ్యులకు ఓటు హక్కును కల్పించారు. ఈ నేపథ్యంలో చైర్మన్ ఎన్నికకు 45 మంది కౌన్సిలర్లు (కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎంతోపాటు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సభ్యులైన ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, యామ కవితారాణి), ఒక ఎక్స్‌అఫిషియో సభ్యుడు హాజరయ్యారు. బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు(మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, 7వ కౌన్సిలర్ మారగోని భవానీగణేశ్, 27వ వార్డు కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్)తోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి గైర్హాజరయ్యారు. ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి, మిర్యాలగూడ ఆర్డీఓ బి.చెన్నయ్య చేపట్టగా మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అయిన బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని ప్రతిపాదిస్తూ14వ వార్డు కౌన్సిలర్ బొజ్జ శంకరయ్య తీర్మానం ప్రవేశపెట్టారు. 23వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ మహబూలీ అలీ(ఇంతియాజ్) తీర్మానాన్ని బలపర్చారు. చైర్మన్‌కు మిగతా సభ్యులు ఎవరు కూడా పోటీలో లేకపోవడంతో బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని చైర్మన్‌గా ప్రకటిస్తూ ఎన్నికల అధికారి బి. చెన్నయ్య నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన దాసరి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి, అదనపు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మీనార్ నిర్మాణానికి మంత్రి విరాళం

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి ఈద్గా నిర్మాణానికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ. 50వేల విరాళం అందజేశారు. సోమవారం పంతంగి టోల్ ప్లా వద్ద మజీద్ కమిటీ బాధ్యులు మంత్రిని కలువడంతో ఆయన కమిటీ అధ్యక్షుడు ఎండీ జహంగీర్‌కు ఈ విరాళాన్ని అందజేశారు. గతంలో వెంకట్‌రెడ్డి సొంత డబ్బులు రూ. లక్ష ఇచ్చినట్లు జహంగీర్ తెలిపారు. ఈ సందర్భంగా రూ. 15 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, ఎంపీటీసీ దుబ్బ పద్మాకుమారస్వామి, విజయ్‌కుమార్, ఎండీ జబ్బార్, ఫకీర్, గాలిబ్‌ఖాన్, సాజీద్ పాల్గొన్నారు.

రాష్ట్ర గీతంగా జయజయహే తెలంగాణ ప్రకటించడంపై హర్షం

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 5: కవి అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం పట్ల పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపోలు పరమేశ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గుండెను కదిలించిన పాట జయజయహే తెలంగాణ అని అన్నారు. జయజయహే తెలంగాణ పాటను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని అన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

చిట్యాల, ఫిబ్రవరి 5 : రాష్ట్రీయ బాల స్వాస్థ్య (ఆర్‌బీఎస్‌కే)కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం కింద ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గాయత్రి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసు, ఫార్మసిస్టు రజిత, హెచ్ఎం కే.కరుణాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ సీఐగా కొండల్‌రెడ్డి

నీలగిరి, ఫిబ్రవరి 5: నల్లగొండ టూటౌన్ సీఐగా కె.కొండల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న నాగదుర్గప్రసాద్ ఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో నల్లగొండ మహిళ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కొండల్‌రెడ్డిని ఇక్కడికి బదిలీ చేశారు. కొండల్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు స్టేషన్లలో ఎస్ఐగా విధులు నిర్వర్తించారు.

మురుగు కాల్వ నిర్మాణ పనుల పరిశీలన

మురుగు కాల్వ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

చిట్యాల, ఫిబ్రవరి 5 : మున్సిపాలిటీ 11వ వార్డులో జరుగుతున్న మురికి కాల్వ పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతంగా నాణ్యతా ప్రమాణాలతో చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పీటీసీ శేపూరి యాదయ్య, పోకల దేవదాసు, జిట్ల చంద్రకాంత్, రెముడాల మధు, బొబ్బలి రాంరెడ్డి , చొల్లేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొర్రతండాలో వైద్య శిబిరం

కొర్రతండాలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి ఉషారాణి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 5 : మండలంలోని కొర్రతండా ప్రజలు విషజ్వరాలు, బాడి పెయిన్స్, అలర్జీతో బాధపడుతుండడంతో గ్రామంలో సోమవారం వైద్యాధికారులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఉషారాణి మాట్లాడుతూ శిబిరంలో 100 మందికి వైద్య పరీక్షలు, 20 మంది రక్త పరీక్షలు నిర్వహించారు. రెండ్రోజుల వైద్య శిబిరాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాంనాయక్, హెవో హవిల్‌కుమార్, సూపర్‌వైజార్, ఏఎన్ఎం జ్యోతి పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి విద్యార్థినుల కన్వెన్షన్ జయప్రదం చేయాలి'

కట్టంగూర్, ఫిబ్రవరి 5 : ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11న నల్లగొండలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర స్థాయి విద్యార్థినుల కన్వెన్షన్ ను జయప్రదం చేయాలని నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్ కోరారు. ఈ మేరకు చిట్యాల సరస్వతి జూనియర్ కళాశాలలో కన్వెన్షన్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కన్వెన్షన్‌కు అఖిలభారత గర్ల్స్ కన్వీనర్ దీప్తి దార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కన్వెన్షన్‌లో విద్యాసంస్థల్లో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అనేక తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో శ్రీజ, సౌమ్య, ఫాతీమా, శ్రీవల్లి, స్వాతి, శివాని, రాధిక పాల్గొన్నారు.

నేటి సాగర్ బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం రద్దు

హాలియా, ఫిబ్రవరి 5 : నేడు నిర్వహించాల్సిన బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం అనివార్య కారణాల వల్ల రద్దు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల భగత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేఆర్ఎంబీ మీద పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ చలో నల్లగొండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

శిథిల భవనం తొలగించాలని వినతి

నిడమనూరు, ఫిబ్రవరి 5 : మండలంలోని బంకాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలోని శిథిల భవనం, నర్సరీని తొలగించాలని కోరుతూ అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ యువకులు ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో సోమవారం వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో నర్సరీ ఏర్పాటుతో విద్యార్థులు క్రీడలకు దూర మవుతున్నారన్నారు.వినతి పత్రం సమర్పించిన వారిలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, యువకులు మల్లికార్జున్, సత్యానారాయణ, చిన్న సైదయ్య, భాస్కర్, యాదయ్య, బొంగరాల శ్రీనివాస్, కుమార్, రాంబాబు, లింగయ్య, శ్రీను, మూర్తి, నాగేందర్, శేషు, కోటి తదితరులున్నారు.

మున్సిపల్ ఆర్పీని సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవాలని వినతి

నల్లగొండ, ఫిబ్రవరి 5: పట్టణంలోని కేశరాజుపల్లిలో నాలుగో వార్డు రిసోర్స్ పర్సన్ రాజీనామా నేపథ్యంలో కొత్తగా ఎన్నుకునే ఆర్పీని సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవాలని కోరుతూ సమభావన సంఘాల సభ్యులు సోమవారం కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4వ వార్డులో ఇప్పటి వరకు రిసోర్స్ పర్సన్‌గా పని చేసిన కృష్ణవేణి రాజీనామా చేయడంతో కొత్త వాళ్లు ఎన్నుకోవాల్సి ఉండగా కాంగ్రెస్ నేతలు సంఘ సభ్యులకు సమాచారం లేకుండా ఎన్నుకుంటున్నారని అది ఆపి వెంటనే అందరి సభ్యుల సమక్షంలో ఆర్పీని ఎన్నుకోవాలని సభ్యులు కలెక్టర్‌ను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అయ్యప్ప, శ్రీ చైతన్య, మణికంత, గణేశ్, శాంతి, శ్రీలక్ష్మి, అన్నపూర్ణేశ్వరి, సుభాశ్ చంద్రబోస్ సభ్యులు ఉన్నారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం

చిట్యాల, ఫిబ్రవరి 5 : పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని సోమవారం చిట్యాలలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ లతీఫ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎండీ ఇమాం కరీమ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కందిమళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుంటి మల్లికార్జున్, బండ మధుసూదన్‌రెడ్డి, చిలుముల బాల్‌రెడ్డి, కొడదల శంకర్ పాల్గొన్నారు.

అన్నారం పాఠశాలకు ఎల్ ఈడీ టీవీ బహూకరణ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 5 : మండలంలోని బి.అన్నారం ప్రాథమిక పాఠశాలలకు మన్నెం శ్రీధర్‌రెడ్డి సోమవారం ఎల్ఈడీ టీవీని బహూకరించారు. అలాగే రావిరాల నాగేందర్ విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లు, రాగి జావ పట్టేందుకు బౌల్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం వడ్డించారు. కార్యక్రమంలో హెచ్ఎం వడ్డెపల్లి వెంకటేశ్వర్లు,హైస్కూల్ హెచ్ఎం మాలి సైదులు, పాఠశాల కమిటీ చైర్మన్ గురువయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ప్రభుత్వం కరువు భత్యం మంజూరు చేయాలి'

దేవరకొండ, ఫిబ్రవరి 5 : ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం కరువు భత్యం మంజూరు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ, అంకం చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం మూడు డీఏ, డీఆర్‌లు వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు.

త్వరలో పార్లమెంటు ఎన్నికలు సమీస్తుండడంతో ఎన్నికల కోడ్ వస్తుందని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.

కేరీర్ గైడెన్స్‌పై అవగాహన

హాలియా, ఫిబ్రవరి 5: కేరీర్ గైడెన్స్‌పై హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఐపీఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి పౌరుడు చట్టాలను గౌరవిస్తూ పరిపాలన, విధులను నిజాయితీతో పాటించాలని సూచించారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య, ప్రోగ్రాం కన్వీనర్ మాధవి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పరామర్శ

నాగమణి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాయక్, కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 5: నల్లగొండ పద్మానగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు పెండెం ధనుంజయ తల్లి నాగమణి సోమవారం మృతి చెందింది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట్లకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రనాయక్, కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్, నాయకులు రాపోలు దత్తాగణేశ్, పెండెం సదానందం, బీఆర్ఎస్ పట్టణ పార్టీ కార్యదర్శి జనార్దన్ రావు, మిర్యాల యాదగిరి, రావుల శ్రీనివాస రెడ్డి ఉన్నారు.

భూ సమస్యలను కోర్టుల్లోనే పరిష్కరించుకోవాలి : ఎస్పీ చందనాదీప్తి

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి, ఫిబ్రవరి 5: భూ సమస్యలను కోర్టుల ద్వారానే పరిష్కరించుకోవాలని, వాటిలో పోలీసులు జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవని ఎస్పీ చందనాదీప్తి సూచించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి తన చాంబర్‌లో ఫిర్యాదులు స్వీకరించారు. సుమారు 35 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ప్రతి సమస్యపై ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలు చేస్తున్నట్లు ఎస్పీ చందనా దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టరాదని సూచించారు. వివిధ సంఘాలు, పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

ఉన్నత విద్యామండలి కార్యదర్శి వెంకటేశ్‌కు సన్మానం

వెంకటేశ్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ బాధ్యులు దొడ్డ శాంతికుమార్, సభ్యులు

రామగిరి, ఫిబ్రవరి 5: రాష్ట్ర ఉన్నత విద్యామండలి నూతన కార్యదర్శిగా ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ నియామకయ్యారు. దాంతో రాష్ట్ర ప్రైవేట్ ఎంఈడీ, బీఈడీ, డీఈడీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు, డీవీఎం విద్యా సంస్థలు నల్లగొండ-హైదరాబాద్ కరస్పాండెంట్ దొడ్డ శాంతికుమార్ ఆధ్వర్యంలో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలు కళాశాలల కరస్పాండెంట్స్, అసోసియేషన్ సభ్యులున్నారు.

13 నుంచి అవంతీపురం వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 5 : మండలంలోని అవంతీపురం కొండలపై వెలసిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 13 నుంచి మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శరత్ బాబు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సోమవారం బ్రహ్మోత్సవాల కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. 14న పుణ్యావాచనం, అభిషేకాలు, స్వామి వారి ఎదుర్కోళ్లు, కల్యాణం, 15న నిత్ర హోమం, బలిహారం, నీరాజన మంత్ర పుష్పం, ధ్వజారోహణ పుణ్యావచనముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. అలాగే 14న సరస్వతీదేవి అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు సాముహిక అక్షరభ్యాసం నిర్వహించనున్నట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ రూరల్ : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 5 : మండలంలోని తక్కెళ్లపహడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1982-92 సంవత్సరాల మధ్య చదువుకున్న విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు కె.వెంకన్న, మట్టం రాజు, సత్యానారాయణరావు, సీహెచ్.శ్రీనివాస్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, జగన్నాథం, సుబ్బమ్మ, స్వరూప రాణి సమ్మేళనానికి ఆహ్వానించి సన్మానించారు. పూర్వ పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకొని ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమం పూర్వవిద్యార్థులు నర్సింహారావు, బట్టు వెంకటేశ్వర్లు, చౌగాని భిక్షం, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ ,ఇమాంచీ, జ్యోతి,కళ్యాణి పాల్గొన్నారు.

మొక్కుబడిగా నీటి విడుదల.. చి'వరి'కి చేరేదెలా..?

- చెరువులను నింపుకొనేందుకు గ్రామస్తుల తంటాలు


చెరువులో తూముల వద్ద ఘర్షణ పడుతున్న గ్రామస్తులు

దామరచర్ల, ఫిబ్రవరి 5: గ్రామాల్లో నెలకొన్న నీటిఎద్దడి నివారణకు ప్రభుత్వం నాగార్జున సాగర్ నుంచి ఎడమకాల్వకు నీటిని విడుదల చేసిన క్రమంలో వజీరాబాద్ మేజర్‌కు వస్తున్న నీటిని తమ గ్రామాలకు తరలించుకునేందుకు రైతులు, నీటి కోసం గ్రామస్తులు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. నీరు వస్తున్న సమాచారం తెలుసుకున్న మేజర్ కింద గ్రామాలకు చెందిన రైతులు, గ్రామస్తులు సోమవారం అధికంగా తరలివచ్చారు. ఆయా గ్రామాల్లో చెరువులను నింపుకునేందుకు నీటి కోసం కాల్వ తూముల వద్ద కాపలా కాస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి కారణంగా తాగునీటి కోసం కాలువ మొదటగా ఉన్న గ్రామస్తులు సైతం వందలాది మంది మేజర్‌పైకి వచ్చి తమ తూముల వద్ద అడ్డుకట్టలు, తూముల షట్టర్లు ధ్వంసం చేయడంతో ఘర్షణలు చోటుచేసుకున్నారు. నీరు అంతా పైగ్రామాల వారు తరలించుక పోవడంతో కింద గ్రామాలు ఆందోళన చెందుతున్నారు. కాల్వకు కేవలం 320 క్యూసెక్కు నీరు వదలడంతో ఎటూ సరిపోవడం లేదనీ 500 క్యూసెక్కుల నీరు పదిరోజుల పాటు వదిలి అన్ని చెరువులు నింపాలని ప్రజలు కోరుతున్నారు. కాల్వను ఎన్ఎస్‌పీ డీఈ జనార్దన్, జేఈలు మాలూనాయక్, నాగరాజు పరిశీలించారు. కాల్వపై అడ్డుకట్టలు వేసి నీటిని నిలుపుదల చేసి ఆయా గ్రామాలకు తరలిస్తున్నారు. దీనితో దిగువన మేజర్ చివరి గ్రామాలైన బొత్తలపాలెం, దామరచర్ల, వాచ్యాతండా చెరువులు నింపడానికి కష్టతరంగా మారింది.